


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 30, జనవరి 2026




రంగంలోకి
309 మంది అభ్యర్థులు

వేడెక్కిన రాజకీయం

# జోరుగా నామినేషన్ల పర్వం...







**ఖమ్మం, జనవరి 29 ( సూర్య బ్యూరో ):**
ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో నామినేషన్ల దాఖలు గడువు సమీపిస్తుండడంతో జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. జిల్లాలోని ఐదు పురపాలక సంఘాల్లో నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా భారీగా తరలివస్తున్నారు.

## ఫిర్యాదులకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు-2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు

## వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి

- ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి
- ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



## గెలిచి నెల కాలే... మొదలైన ఖబ్జా పర్వం

-ఖబ్జా చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి..?
-వెనకుండి నడిపిస్తున్న నాయకుడు ఎవరు..?
-గిరిజనుల పేరుతో ఖబ్జా...
-గిరిజన నాయకులైతే ఖబ్జా చేయొచ్చా...
-కళ్ళు మూసుకున్న పంచాయతీ అధికారులు.



# జోరుగా నామినేషన్ల పర్వం..












ఖమ్మం జిల్లాలోని ఐదు పురపాలక సంఘాలకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల దాఖలుకు గడువు సమీపిస్తుండటంతో గురువారం నాటికి అభ్యర్థుల తాకిడి గణనీయంగా పెరిగింది. జిల్లావ్యాప్తంగా ఉన్న 117 వార్డులకు గానూ ఇప్పటివరకు మొత్తం 309 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.

**హోరాహోరీగా ఏదులాపురం, కల్లూరు**

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటీలో రాజకీయ సెగలు గరిష్ట స్థాయిలో ఉన్నాయి. ఇక్కడ ఉన్న 32 వార్డులకు గానూ అత్యధికంగా 85 మంది అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. అదేవిధంగా కల్లూరు మున్సిపాలిటీలో కేవలం 20 వార్డులే ఉన్నప్పటికీ, ఏకంగా 76 మంది నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం. అంటే ఇక్కడ ప్రతి వార్డులో సగటున ముగ్గురు నుంచి నలుగురు అభ్యర్థులు తలపడుతుండటంతో పోటీ ప్రతిష్టాత్మకంగా మారింది.

జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు వేస్తున్నారు.

వైరాలో 20 వార్డులకు గానూ 60 మంది అభ్యర్థులు రంగంలోకి దిగారు.సత్తుపల్లిలో ఇక్కడి 23 వార్డులకు 59 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే మధిరలో ప్రస్తుతానికి సందడి కొంత నెమ్మదిగా సాగుతోంది. ఇక్కడి 22 వార్డులకు గానూ కేవలం 29 మంది మాత్రమే తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అయితే గడువు ముగిసేలోపు ఇక్కడ కూడా సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

**ఫిబ్రవరి 11న అసలైన పరీక్ష**

జిల్లా మొత్తం మీద 117 వార్డులకు గానూ సగటున ప్రతి వార్డుకు ఇద్దరు నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతో పాటు వామపక్షాలు కూడా తమ పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

నామినేషన్ల ప్రక్రియ ముగియగానే అభ్యర్థులు పూర్తిస్థాయిలో ప్రచార పర్వానికి తెరలేపనున్నారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక వార్డులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.నామినేషన్ల స్వీకరణకు మరికొంత సమయం ఉండటంతో తుది జాబితా నాటికి అభ్యర్థుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారులు వెల్లడించారు.





## వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి...
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నాం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు.సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఇవో దీక్షారైనా, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

.ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

## గెలిచి నెల కాలే...
## మొదలైన ఖబ్జా పర్వం

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)–కంచే చేనును మేసిన విధంగా తయారయింది భద్రాచలంలో ఓ ప్రజా ప్రతినిధి వ్యవహారం. గెలిచి పట్టుమని నెలరోజులు దాటక ముందే కబ్జాల పురం కూడా సాగుతూనే ఉందని సామాజిక కార్యకర్త పూనెం ప్రదీప్ అన్నారు.సమాజానికి ఆదర్శవంతంగా నిలవవలసిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధి ఆ స్థలాన్ని ఖబ్జా చేసినట్లు ప్రచారం జరుగుతుందని, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇవన్నీ జరుగుతున్నాయని అనుమానం ఆయన అనుమానం వ్యక్తం చేశారు.. బడ్డీ పెట్టిన స్థలం ప్రక్కన ప్రజలకు ఉపయోగపడే విధంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేశారని ఆ మరుగుదొడ్లకు వచ్చిన వారి వాహనాలు పెట్టుకునేందుకు పక్కన ఉన్న స్థలాన్ని చదును చేసి దానిపై సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయడం జరిగింది. ఖతం...ఇంకేముంది కబ్జానాయుళ్ల కండ్లు ఆ ఖాళీ స్థలం మీద పడ్డాయి. తమకున్న పలుకుబడిని ఉపయోగించి, తాము గెలిపించుకున్న ప్రజా ప్రతినిధితో అక్కడ బడ్డీ కొట్టు ఏర్పాటు చేయించారన్న వాదనలు వినిపిస్తున్నాయి. మరుగుదొడ్లకు వచ్చిన వాళ్ళు వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో గ్రామపంచాయతీ అధికారులు తెలియజేయండి. పాలకమండలి ఏమి చేస్తుంది..? అందరూ ఉన్న సామెతల తయారైంది భద్రాచలం పరిస్థితి ప్రపంచశాంతి అధికారులు వెంటనే స్పందించి కబ్జా చేసిన స్థలములో ఏర్పాటు చేసిన బడ్డి ని వెంటనే తొలగించాలని దర్శన కార్యక్రమం నిర్వహిస్తూ ఆయన డిమాండ్ చేశారు.

# శశికళమ్మ వెన్నంటే నడుస్తున్న ప్రజానీకం

**జూపల్లి రమేష్ చేసిన మంచికే మేమందరం కట్టుబడి ఉన్నాం**
**-6వ వార్డు ప్రజలు**
**-స్వచ్ఛందంగా ముందుకు సాగుతున్న ప్రజలు**







అశ్వారావుపేటటౌన్ సూర్య(మేజర్‌న్యూస్)- అశ్వారావుపేటమున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూపల్లి రమేష్ బాబు సతీమణి జూపల్లి శశికళమ్మ పోటీకి సిద్ధమయ్యారు.స్థానిక ప్రజలతో మమేకమై ప్రచారం మొదలుపెట్టిన ఆమెకు వందల సంఖ్యలో పౌరులు స్వచ్ఛందంగా మద్దతు తెలపుతూ అడుగులు వేశారు. "అమ్మ వెంటే మేముంటాం" అంటూ ప్రజలు ఘనంగా స్వాగతించారు. 6వ వార్డు ప్రజలు మాట్లాడుతూ జూపల్లి రమేష్ మా ప్రాంతంలో చేసిన అనేక మంచి పనులకు మేమందరం కట్టుబడి ఉన్నాం. ఆయన సతీమణి శశికళమ్మ కూడా మా సమస్యలను పరిష్కరించి, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తారని నమ్ముతున్నాం' అని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలు శశికళమ్మను ఉత్సాహంగా కలిపి, ప్రచార యాత్రలో చుట్టూ తిరిగారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సైతం కూడా ఈ ప్రచారంలో పాల్గొని, ప్రజల స్వచ్ఛంద మద్దతును చూసి ఆశ్చర్యపోయారు. ప్రసంగిస్తూ ఆయన, 'కాంగ్రెస్ పార్టీ మా ప్రాంతంలో రోడ్లు, నీటి సరఫరా, ఆరోగ్య శ్రీ సౌకర్యాలు, మహిళా సాధికారత పథకాల ద్వారా అనేక అభివృద్ధి చేసింది. శశికళమ్మ ఈ కార్యక్రమాలను మరింత మెరుగుపరచి, 6వ వార్డు ప్రజల సంక్షేమాన్ని కాపాడతారు" అని ప్రజలకు వివరించారు. ఈ స్వచ్ఛంద ప్రజా మద్దతు, కాంగ్రెస్ పార్టీలో శశికళమ్మ బలమైన స్థానాన్ని సూచిస్తోంది. భవిష్యత్ ఎన్నికల్లో 6వ వార్డు ప్రజలు ఈ మద్దతును కొనసాగిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి శశికళమ్మ మాట్లాడుతూ ఎన్నికల కోసం మాత్రమే కాదు, ఎప్పటికీ ప్రజల మధ్యే ఉండే నాయకురాలిగా పనిచేస్తాను. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఆరవ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాను. ప్రతి సమస్యపై తక్షణమే స్పందించే కౌన్సిలర్‌గా నిలుస్తాను అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల మరియు మున్సిపల్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆరవ వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "ఆరవ వార్డుకు అభివృద్ధి కావాలంటే, మహిళా నాయకత్వానికి బలం చేకూర్చాలంటే, జూపల్లి శశికళమ్మని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీకి వేసే ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి వేసే ఓటు" అని పిలుపునిచ్చారు.

# జన సమూహంగా మారిన దండా బత్తుల ఆదిలక్ష్మి నామినేషన్

**-30ఏళ్లుగా దండాబత్తుల వారి కంచుకోటగా 16వ సెగ్మెంట్**
**-ఇంటి పేరునే వీధి పేరుగా స్వీకరించిన ప్రజానీకం**
**-భారీగా తరలి వచ్చిన దండా బత్తుల అభిమానులు,16వ వార్డు ప్రజలు**







అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా దండా బత్తుల ఆదిలక్ష్మి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ సంఖ్యలో తరలి వచ్చిన దండా బత్తుల నరేష్ అనుచరులు, 16వ వార్డు ప్రజలు ఈ సందర్భంగా ఘనంగా తిరగటడి చేశారు. 30 ఏళ్లుగా దండా బత్తుల వారి కంచుకోటగా మారిన 16వ సెగ్మెంట్ ప్రాంతంలో ఇంటి పేరునే వీధి పేరుగా స్వీకరించుకున్న ప్రజలు ఆదిలక్ష్మికి అపారమైన ప్రజాదరణ చాటుకున్నారు. మండల యువ నాయకుడు దండా బత్తుల నరేష్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, జూపల్లి రమేష్ బాబు ప్రధాన అనుచరుడిగా ప్రజా క్షేత్రంలో ముందుండి ప్రజల కష్టాల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ రోజు తన తల్లి ఆదిలక్ష్మిని నామినేషన్ వేయించిన నరేష్ మాట్లాడుతూ "ప్రజలకు మరింత మంచి చేయాలనే సంకల్పం తోడుగా ఆమె అభ్యర్థిత్వం తోడ్పడుతుందన్నారు. 16వ వార్డు అభివృద్ధికి కొత్త రంగం తెస్తామని హామీ" అని తెలిపారు. ఆదిలక్ష్మి కూడా ప్రజల మద్దతుతో వార్డు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.

# అశ్వారావుపేటలో నాల్గవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కట్టా సింధుజా నామినేషన్



అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డు కౌన్సిలర్ పదానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కట్టా సింధుజా గురువారం భారీ జనసమావేశం మధ్య మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాల సందోహంతో జరిగినఈ కార్యక్రమం వార్డులోని ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తోందని సింధుజా అన్నారు. నాల్గవ వార్డు అభివృద్ధి, మహిళా సాధికారత, పారిశుద్ధి, రోడ్లు, నీటి సమస్యల పరిష్కారానికి నా ప్రాధాన్యత" అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో మున్సిపాలిటీలో బలమైన ప్రతిపత్తి పెంచుకోవాలనే లక్ష్యంతో అభ్యర్థులను బరిలోకి దింపింది. నామినేషన్ సమయంలో పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మున్సిపల్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. "సింధుజా స్థానిక సమస్యలపై ఎప్పటి నుంచో పోరాడుతున్నారు. ఆమెకు గెలుపు ఖాయం" అని తుమ్మ రాంబాబు చెప్పారు. ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగబోతున్నాయి. వార్డు ప్రజలు సింధుజాను ఆదర్శంగా చూస్తూ, ఆమె అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు.



# భద్రాచలంలో మొదలైన మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలు

**-క్రీడలను ప్రారంభించిన మండల ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంఈఓ రమ, సర్పంచ్ కృష్ణ**



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- సీఎం కప్పు క్రీడలను యువత సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం మండలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీల ఎంపిక ప్రక్రియను గురువారం భద్రాచలం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో మండల తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి తోటమల్ల రమ, సర్పంచ్ పూనెం కృష్ణతొ కలసి ఆయన ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడ పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. యువత క్రీడలను స్నేహ భావాన్ని చెడు వ్యసనాలను దూరంగా ఉంచేందుకు దోహదపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తహశీల్దార్ రాజశ్రీనివాస్, వార్డు మెంబర్లు, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ఆకలి తీర్చే అన్నదానం..అజరామరం

**-ప్రజలకు సేవచేస్తున్న ఆర్యవైశ్యులు అభినందనీయులు**
**-ఏరియా జీఎం దుర్గం రాంచందర్**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- మినీ మేడారం మహాజాతర సందర్భంగా తోగ్గుడెం గ్రామం వద్ద మణుగూరు వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం భేష్ అని..భక్తుల ఆకలి తీర్చే బృహత్తర కార్యక్రమాన్ని ఇన్ని సంవత్సరాలు కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను ఏరియా జీఎం దుర్గం రామ్ చందర్ అభినందించారు. గురువారం మినీ మేడారం వద్ద జరిగిన రెండో రోజు అన్నదాన కార్యక్రమానికి అతిథిగా హాజరైన జిఎం రిబ్బన్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటెశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారా రమేష్, పెండ్యాల విజయ భాస్కర్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతరకు వచ్చే వేలాది మంది భక్తులకు 14 సంవత్సరాలుగా 7వ సారి వరుసగా భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. అన్నదానం చేయడం పట్ల వాసవీ క్లబ్, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్, పినపాక నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం, మండల పట్టణ ప్రతినిధుల సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సింగరేణి సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మణుగూరు అశ్వాపురం మండల తాసిల్దార్లను, అశ్వాపురం సిఐ లను అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ట్రెజరర్ సూర్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కడవెండి విశ్వనాథ గుప్తా, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ఎలుగూరి నగేష్, పల్లెర్ల చంద్రశేఖర్, దారా నీరజ్, నరేంద్రుల హేమంత్, జల్ది శ్యామ్, పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, దారా మల్లికార్జున రావు, ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి రాము,హోశివకామేశ్వరి గ్రూప్ డైరెక్టర్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ దోసపాటి నాగేశ్వరరావు, రోజా రాణి, పిచ్చేశ్వరరావు, వాసవీక్లబ్, ఆర్యవైశ్య ప్రతినిధులు బండారు నర్సింహారావు, ధర్మారావు, చిత్తలూరి రమేశ్, మోహన్ రావు, అశ్వాపురం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు స్వరాజ్యరావు, రేపాక వెంకన్న, కోటగిరి సందీప్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేటలో 22 వార్డులూ క్లీన్ స్వీప్ చేస్తాం

- మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు
-భారీ ర్యాలీతో నామినేషన్లు వేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు..
-కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యేలు



అశ్వారావుపేట, ఆర్సి సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అశ్వారావుపేట పట్టణం గులాబీ మయమైంది. మంగళవారం తెలుగుదేశం పార్టీ బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థినిగా కాసాని పద్మ తో పాటు మరో ఎనిమిది మంది అభ్యర్థులు భారీ జనసందోహం మధ్య నామినేషన్లు దాఖలు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మరియు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

**-ప్రజల ఆశీస్సులు మాకే ఉన్నాయి: తాటి వెంకటేశ్వర్లు**

ఈ సందర్భంగా మాజీ ట్రైకార్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో అశ్వారావుపేట సాధించిన ప్రగతిని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పనలో తాము చూపిన చొరవ అభ్యర్థుల విజయానికి బాటలు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి, అభివృద్ధిని ఇంటింటికీ వివరించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని, అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

**-కాంగ్రెస్ 420 హామీలు ఎటు పోయాయి...? మెచ్చా నాగేశ్వరరావు**

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు.



ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు పరిస్థితి చూస్తుంటే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలకే పరిమితమైందని, చేతల్లో శూన్యమని మండిపడ్డారు. 22 వార్డులలోనూ బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని, ప్రజల చూపు కేవలం తమ పార్టీ వైపే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ల ర్యాలీలో మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. పట్టణ వీధులన్నీ జై తెలంగాణ, జై జై మెచ్చా నినాదాలతో హోరెత్తాయి.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

- బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి వందల సంఖ్యలో అభిమానులు చేరిక
- కొత్తగూడెం కార్పొరేషన్ సీట్ పై కన్నేసిన బీఆర్ఎస్ నాయకులు
- రాజ్యసభ సభ్యుల మధ్య రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ సమక్షంలో







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు, మాజీ ప్రభుత్వ విప్, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుల సమక్షంలో బిజెపికి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున చేరారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి నుంచి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి వారు ఇరువురు గులాబీ కండువాలు కప్పి సాధర స్వాగతం పలికారు. ముఖ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని గాజులరాజ్యం బస్తీకి చెందిన బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు వేమునూరు శివకృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వేమునూరు లక్ష్మీబాయమ్మ ల ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పైగా గులాబీ పార్టీలో చేరారు. కొత్తగూడెం తెలంగాణ భవన్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో 29వ డివిజన్ నుంచి కూడా భారీ ఎత్తున బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. రవిచంద్ర, కాంతారావులు శివకృష్ణ,ఆయన తల్లిదండ్రులు లక్ష్మయ్య, లక్ష్మీబాయి, వారి అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నర్సింహా, కాళి, మోహన్, నర్సమ్మ, ఫర్జానా, వంశీ, నారాయణ తదితరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈఅలాగే బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరిన వారిలో నవీన్,బిట్టు, ప్రవీణ్,ప్రమోద్ తదితరులతో పాటు పలువురు మైనారిటీ మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ నాయకత్వం జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలతో తెలంగాణ భవన్ పరిసరాలు హోరెత్తాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాపు సీతామహాలక్ష్మీ, బండారు రుక్మేందర్, నవతన్, మిట్టపల్లి కిరణ్, అనుదీప్, తురక రాంకోటి తదితరులుపాల్గొన్నారు.

# రెండవ రోజు సీఎం కప్-2026 నిర్వహణ

**-గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్ల అందజేత**





ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములకలపల్లి ఆవరణలో సీఎం కప్-2026 నిర్వహణ రెండవ రోజులో భాగంగా జగన్నాథపురం, పాత గంగారం, పొగళ్లపల్లి, ములకలపల్లి పంచాయతీల నుండి వచ్చిన క్రీడాకారులకు వాలీబాల్ సీనియర్స్, కబడ్డీ సీనియర్స్, ఖో ఖో జూనియర్స్ కు క్రీడలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వాలీబాల్ సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం జగన్నాథపురం, రెండవ స్థానం , కబడ్డీ సీనియర్స్ విభాగంలో మొదటి స్థానం, ములకలపల్లి రెండవ స్థానం పొగళ్లపల్లి, కోకో జూనియర్స్ విభాగంలో మొదటి స్థానం ములకలపల్లి రెండవ స్థానం జగన్నాథపురం గెలుపొందడం జరిగింది . గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయి అధికారులచే సర్టిఫికెట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భగవాన్ రెడ్డి , ఎంపీడీవో డి రామారావు , మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ, ఎస్ఐ మధు ప్రసాద్, పిఈటి, పిడి, రాంబాబు, సురేష్, అధికారులు, క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి భవనానికి భూమిని దానం చేసిన బండారు సత్యనారాయణ

**-అభినందనలు తెలిపిన మహిళా సంఘాలు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని అనంతారం గ్రామపంచాయతీలో శ్రీ శక్తి భవనం నిర్మాణానికి బండారు సత్యనారాయణ తన భూమిని దానంగా ఇచ్చారు. గురువారం గ్రామ పంచాయతీ ఆవరణంలో జరిగిన మహిళా సంఘాల సమావేశంలో ప్రభుత్వం నుండి మహిళా సంఘాల కొరకు వెలుగు కార్యాలయం మంజూరైందని పంచాయతీ కార్యదర్శి గరిడేపల్లి శైలజ తెలిపారు. వెలుగు కార్యాలయం నిర్మాణానికి అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలో స్థలం లేనందున స్థలాన్ని ఇచ్చేందుకు గ్రామ పెద్దలు బండారు సత్యనారాయణ ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సత్యనారాయణ తల్లి పేరున మహిళల అభ్యున్నతి కొరకు అనంతారం నుండి మొద్దులగూడెం వెళ్ళు దారికి ప్రక్కన ఉన్న తన రెండు కుంటలు భూమిని దానంగా ఇస్తున్నట్లు బండారు సత్యనారాయణ తెలిపారు. ఆయనకు మహిళా సంఘాలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరసా రమేష్, ఉపసర్పంచ్ కుంజా రవికుమార్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం**
**-ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**-ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను తనీఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియ మ, నిబంధ నలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా





చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
దేశ రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, సైనిక సంక్షేమానికి తోడ్పాటుగా ప్రియదర్శిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ దేశ సరిహద్దులను కాపాడు తున్న సైనికుల సేవలు ప్రతి భారతీయునికి గర్వకారణమని పేర్కొన్నారు. సైనికులు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమార్థం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .పతాక దినోత్సవ నిధి ద్వారా సాయుధ దళాలకు అవసరమైన సహాయం అందించడంతో పాటు, వీర జవాన్ల కుటుంబాలకు భరోసా కలుగుత ుందని ఆయన తెలిపారు.ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ పతాక దినోత్సవం ద్వారా మన దేశ రక్షణలో ప్రాణాలను అర్పించిన అమర జవాన్లను స్మరించుకు ంటూ, ప్రస్తుతం సేవలందిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికులకు, వారి కుటుంబా లకు అవసరమైన సహాయా న్ని అందించే ందుకు పతాక దినోత్సవ నిధి సేకరణ చేయడం జరుగుతుందని, విద్యార్థు లు యువతగా దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి ఉందని,



ఈ తరుణంలో విద్యార్థుల్లో దేశభక్తి భావం, బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడ తాయని, మనం అందించే చిన్న సహాయం కూడా జవాన్ల కుటుంబాలకు పెద్ద భరోసాగా మారుతుందని తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ పతాక దినోత్సవ నిధి సేకరణ ద్వారా అమర జవాన్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మాజీ సైనికులు మరియు వారి ఆధారితులకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు లభిస్తుందని, ఇది కేవలం విరాళం మాత్రమే కాకుండా, దేశ రక్షకుల పట్ల మన కృతజ్ఞతాభావానికి ప్రతీక అని, విద్యార్థులు సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యతను గుర్తించి, దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని , ఇలాంటి కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనడం ద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు, సేవా మనస్కత, జాతీయ ఐక్యత బలపడతాయని తెలిపారు.కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివరామకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ 18 వ వార్డు అభ్యర్థిగా పెడకంటి నామినేషన్ దాఖలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 29 :**
కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 18వ వార్డు అభ్యర్థిగా సిపిఎం పార్టీ బలపరిచిన బి ఆర్ ఎస్ పార్టీ 18 వ వార్డు అభ్యర్థి గా ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పెడకంటి రామకృష్ణ పట్టణంలో గల 18వ వార్డుకు గురువారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ సుమారుగా 12 గంటల 10 నిమిషాలకు తన నామినేషన్ పత్రాలను కల్లూరు లో గల రైతు వేదిక నందు ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు ఆయన వెంట పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మండల బి.ఆర్ రెస్పాట్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారు.





# రెండో జాబితా విడుదల

## -ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా విడుదల..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా విడుదల.. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో జాబితాను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం అర్ధరాత్రి విడుదల చేశారు. మొత్తం 32 వార్డులకు గాను మంగళవారం రాత్రి 18మందితో కూడిన జాబితాను ఆయన విడుదల చేయంగా, బుధవారం రాత్రి మరో 7వార్డులకు జాబితాను ఆయన విడుదల చేశారు. 4వ వార్డుకు గాను బోయిన కుమారి, 10వ వార్డుకు గాను తుమ్మల బిక్షం, 13వ వార్డుకు బైరు కోటేశ్వరరావు, 18వ వార్డుకు పాందురి అరుణ, 22వ వార్డుకు సోము వెంకటరెడ్డి, 25 వ వార్డుకు కడవ నవీన్, 28వ వార్డుకు నూకల రాంమోహన్ రెడ్డి పేర్లతో కూడిన జాబితా విడుదలైంది. మరో ఏడు వార్డులతో కూడిన జాబితాను నేడు విడుదల చేసే అవకాశం ఉంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు

**కల్లూరు సూర్య న్యూస్ జనవరి 29 :**
మండల పరిధి చెన్నూరు గ్రామంలో గురువారం బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీ పాటి శ్రీనివాస్ కుమారుడు సిరిగిరి అంజిబాబు కుమార్తె వివాహమునకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు తన అనుచరులతో కలిసి ఇట్టి వివాహ వేడుకల్లో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు అనంతరం వారు ఇచ్చిన విందును వారు ఆరాధించి వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు మాదల వెంకటేశ్వరరావు మాదల రవి కోలా వెంకటేశ్వరరావు చెన్నారావు మోర్తాల పిచ్చిరెడ్డి పాలెపు అనుచరులు సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన

**-ఖమ్మం రూరల్ మండలం లో ఏం వి పాలెం గ్రామంలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా యాప్' పనితీరుపై మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) ఉమా నగేశ్ ఖమ్మం రూరల్ మండలం లో ఏం వి పాలెం గ్రామంలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. గురువారం రోజు నుంచి యూరియా యాప్ పూర్తి స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటుందని తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆయన యాప్ వినియోగించే విధానాన్ని రైతులకు వివరించారు.



**యాప్ పనితీరు - ముఖ్య అంశాలు:**

సులభతర లాగిన్: రైతు తన ఫోన్ నెంబర్‌ను యాప్‌లో నమోదు చేయగానే వచ్చే ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వవచ్చు. లాగిన్ అయిన వెంటనే రైతుకు సంబంధించిన పూర్తి వివరాలు అందులో కనిపిస్తాయి. పంట ధ్రువీకరణ: రైతులు తాము సాగు చేస్తున్న పంట వివరాలను యాప్‌లో ధ్రువీకరించాల్సి ఉంటుంది. యూరియా కోటా: పంట రకాన్ని బట్టి రైతుకు విడతల వారిగా యూరియా బస్తాలు వివరాలను యాప్ స్వయంచాలకంగా లెక్కిస్తుంది. స్లాట్ బుకింగ్: రైతులకు అందుబాటులో ఉన్న ఎరువుల డీలర్ షాపుల జాబితా యాప్‌లో కనిపిస్తుంది. రైతులు తమకు నచ్చిన షాపును ఎంచుకుని, (స్లాట్) బుక్ చేసుకోవచ్చు. కౌలు రైతులు కూడా పట్టదారులతో ధృవీకరణ చేసుకున్న పిదప యూరియా బస్తాలను స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలియజేసినారు. యూరియా లభ్యత మేరకు సమీప కొనుగోలు కేంద్రాల ద్వారా , రైతులు తమ ఆధార్ కాపీతో పాటు బుకింగ్ ఐడీ చూపించడం ద్వారా పొందవచ్చని తెలియ జేసినారు. అధికారుల సూచన:ఈ యాప్ ఎంతో సులభంగా ఉంటుందని, రైతులు క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకుని సులువుగా పొందవచ్చని ఉమా నాగేశ్ తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడానికి ఈ యాప్ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ రోజు రైతులు 235 యూరియా బస్తాలు మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్నారు అని ఉమా నగేష్ గారు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఏఈఓలు (ఏఈఓస్) వంశీ, ఆదర్శ్, నజ్మా కౌసర్, కావ్య, హిమబిందు మరియు సొసైటీ బాధ్యులు అశోక్, నాగరాజు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారు..

**-మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**-కక్షపూరితంగా ఫోన్ టాపింగ్ పేరుతో వేధింపులు.. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు**

**-రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపు తథ్యం.. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు**



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ సిపిఎం కైవసం చేసుకొనేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల కార్డును ఆయన ఆవిష్కరించారు గురువారం వైరా మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ మహాలక్ష్మి కళ్యాణ లక్ష్మి నిరుద్యోగ భృతి విద్యార్థులకు స్కూటీలు వంటి ఉత్త హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని 25 నెలల కాలంలో ఇచ్చిన 6 గ్యారంటీల్ని పక్క ఉచిత బస్సు తప్ప మిగతా హామీలు ఒకటి కూడా నెరవేర్చడం లేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఇంటింటికి బాకీ కార్డు ఇచ్చి ప్రచార నిర్వహించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని అభివృద్ధిలో శూన్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇప్పటికీ నిర్వహిస్తున్నారని అంతకుమించి రాష్ట్ర అభివృద్ధిలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు అనంతరం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే తెలంగాణ లోని ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధి పదంలో ఉందని అవి అభివృద్ధి పనులు నిర్వహిస్తుందని 100 కోట్ల అభివృద్ధి నిధులతో వైరా మున్సిపాలిటీని సుందర మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు కేసిఆర్ బాటలు వేశారని అన్నారు ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసిఆర్ పై తిట్ల పురాణం సిగ్గుచేటని స్థాయిని మించి మాట్లాడటం తగదని అన్నారు వైరా మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.. ఎమ్మెల్సీ తాత మసూదన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టిఆర్ఎస్ అని టిఆర్ఎస్ కు సిపిఎం కు ఓటు వేసి వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రావతి మంజుల మదన్ లాల్ లకావతగిరి బాబు బచ్చు విజయకుమార్ పగడాల నాగరాజు వనమా విశ్వేశ్వరరావు కట్ట కృష్ణార్జునరావ్ బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి కామినేని శ్రీనివాసరావు కట్ట స్వరూప రాణి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నియోజకవర్గ కార్యదర్శి భూక్య వీరభద్రం సుంకర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ 7 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పణితి సైదులు

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

వైరా మున్సిపాలిటీ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫణితి సైదులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని ఏడో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వార్డు ప్రజ లందరూ తన గెలుపునుకు సహకరించాలని కోరారు.




# గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నేత బొల్లం నాగయ్య

**-మరో 35 కుటుంబాలు**

**-పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్సీ తాతా మధు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఒక్కసారిగా మున్సిపాలిటీలో సమీకరణాలు మారుతు న్నాయి. కొద్దిరోజుల క్రితం గుర్రా లపాడు 7వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యక ర్తను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని అతడిని 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. దీనికి కౌంటర్ అటాక్ అన్నట్లు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేత బొల్లం నాగయ్య తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గుర్రాలపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బొల్లం నాగయ్య గ్రామంలోని అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ తాతా మధు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేశ్, నంద్రా ప్రసాద్, డీసిసిబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం. మాజీ జడ్పీటీసీ వై.ప్రసాద్, మల్లిడి వెంకన్న, భారీ మాల్సూర్, తెలుగుదేశం నేత బొబ్బల కృష్ణయ్య, కత్తి వెంకన్న పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలోని రింగ్ సెంటర్ వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. టీవీఎస్ మోఫెడ్ వాహనా న్ని కంటైనర్ లారీ ఢీకొనడంతో వాహనాదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో మోఫెడ్ నడుపుతున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.

మృతుడిని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పొదిలి నారాయణ (60)గా పోలీసులు గుర్తించారు. ఆయన ఊరూరా తిరుగుతూ రోల్డ్ గోల్డ్ ఆభరణాల వ్యాపారం చేస్తుండేవారనీ. సత్తుపల్లికి వచ్చి సరుకు కొనుగోలు చేసి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్టు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కంటైనర్ లారీని అదుపులోకి తీసుకుని డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన వ్యక్తికి ముగ్గురు సంతానం ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి కలరు.

# బ్యాంకు ప్రయోజనాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**- పొదుపు సంఘాలకు బ్యాంక్ లావాదేవాలపై అవగాహన సదస్సు.**

**- గ్రామాలలో వి.ఎస్.ఆర్ గ్రామీణ మీడియా కళాజాత బృందం సాంస్కృతిక కార్యక్రమం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ సారథ్యంలో మండల పరిధిలోని కిష్టారం, యాతాల కుంట, రేజర్ల గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.ఎస్.ఆర్ గ్రామీణ మీడియా కళాకారుల బృందంతో వేదికను ఏర్పాటుచేసి వినియోగదారులకు అర్థమయ్యే రీతిలో దృశ్య రూపకంగా బ్యాంకు రుణాలు, లావాదేవీలను వివరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పొదుపు సంఘాలు బ్యాంకు ఖాతా నుండి జరిపే లావాదేవీలు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఫీల్డ్ ఆఫీసర్ మారోజు తరుణ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వినియోగదారులకు అందించే గోల్డ్, క్రాఫ్, హౌసింగ్, డ్వాక్రా రుణాలపై వడ్డీ రాయితీలను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో



జరుగుతున్న సైబర్ నేరాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఓటిపి లను ఇతరులకు పంపించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన...

**- నంబూరు ఓంకార్ కార్తీక్**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నంబూరి ఓంకార్ కార్తీక్ వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరు కార్తీక్ మాట్లాడుతూ... ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మన వైరా మున్సిపాలిటీలో తన కష్టసుఖాల్లో ఆపదలో మనం అన్న అని పిలిచిన వెంటనే పలికే వ్యక్తి నంబూరి కార్తీక్ అని అన్నారు. ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్న వంటి ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజలు నిజానికి అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని నంబూరి ఓంకార్ కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, గజ్జల భాస్కరరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# 6వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

**- ఏదులాపురం మున్సిపాలిటీ వేమిరెడ్డి శివదేవి ముందడుగు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:-**



ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు అభివృద్ధి దిశగా ఒక దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ స్థానం లో చెందిన కాంగ్రెస్ బలపర్చిన పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి శివదేవి పదవికి నామినేషన్ వేస్తూ 6వ వార్డులో సేవకు తనను అంకితం చేసుకుంటానని ప్రకటించడం లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మున్సిపాలిటీ 6వ వార్డు నాయకులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు మున్సిపాలిటీ పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు. నామినేషన్ వేయడానికి పెద్ద ర్యాలీగ వేమిరెడ్డి శివాదేవి మరియు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ 6వ వార్డు అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, మున్సిపాలిటీ 6వ వార్డు ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో రోడ్లు డ్రైనేజీ,తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలుఇలాంటి ప్రతి అంశాన్ని పట్టించుకుని 6వ వార్డు మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.



మున్సిపాలిటీ 6వ వార్డు తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి అభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. వేమిరెడ్డి శివాదేవి మరి యు వెంకటరెడ్డి ముందుకు రావడం ద్వారా మున్సిపాలిటీ ప్రజాస్వా మ్యానికి, గ్రామీణ అభివృద్ధికి శుభ సంకేతమని 6వ వార్డు పెద్దలు, స్థానిక మహిళలు అభిప్రాయ పడ్డారు. నామినేషన్ రోజు మున్సిపాలిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కొంకాస్వరూప్ చౌదరి, రాయల శ్రీనివాసరావు , వజ శ్రీనివా సరావు , శర్మ, సైదులు, దునక శ్రీనివాసరావు, దరవత్ శ్రీనివాసరావు, రమణరెడ్డి, వెంకటేష్, అంగిడి స్వామి, నరసింహారావు, పెద్ది నాగేశ్వరావు, కుంకు శ్రీనివాసరావు, పొట్ల నాగేశ్వరరావు, సేవియా పాల్గొనడం జరిగింది. 6వ వార్డు ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు తెలియజేశారు.

# ఫిబ్రవరి 1 నుండి వైరా ప్రాజెక్ట్ ఆయకట్టుకు వారబంది విధానం

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు వివిధ రకాల వేసంగి పంటలు సాగు చేసి ఉన్నారని, వాటి సంరక్షణ కోసం, నీరు వృథా కాకుండా వారబంది విధానం అమలు చేయక తప్పని పరిస్థితి ఉన్నందున ఫిబ్రవరి 1 వ తేదీ నుండి వారబంది విధానం అమలు చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 6 తేదీ వరకు నీటి సరఫరా ఉండదని, 7వ తేదీ నుండి 15 వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందని, 16 నుండి 21 వరకు సరఫరా ఉండదని,22 నుండి మార్చి 1 వరకు నీటి సరఫరా ఉంటుందని , మార్చి 3 నుండి 8 వరకు బంద్ ఉంటుందని,మార్చి 9 నుండి 17 వరకు నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. మార్చి 18 నుండి 23 వరకు నీటి సరఫరా బంద్ ఉంటుందని, మార్చి 24 నుండి ఏప్రిల్ 1 వరకు నీటి సరఫరా ఉంటుందని, ఏప్రిల్ 2 నుండి 7 వరకు బంద్ ఉంటుందని, 8 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందని ఏప్రిల్ 17 నుండి ప్రాజెక్ట్ నుండి పూర్తిగా నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి నీటిని పొదుపుగా వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామ సంఘాల పటిష్టతే సెర్ప్ యొక్క ముఖ్య లక్ష్యం

**-సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పోలిపుంగు ఆంజనేయులు**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





జిల్లాలోని అన్ని గ్రామ సంఘాల పటిష్టతే ముఖ్య లక్ష్యమని జిల్లా సంస్థాగత నిర్మాణ ప్రాజెక్టు మేనేజర్ పోలిపుంగు ఆంజనేయులు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రామ సమాఖ్య ప్రతినిధుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న స్వయం సహాయక సంఘాల పటిష్టమైన నాయకత్వం కోసం గ్రామ సంఘాల సమావేశాలు ప్రతినెలా జరగాలని,పుస్తక నిర్వహణ,ఆర్థిక అక్షరాస్యత,జీవనోపాదుల మెరుగుదల,బ్యాంకు రుణాలు వినియోగం,జీవనోపాదులకు మాత్రమే ఉండాలి అని విశ్వసించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పటిష్టమైన ప్రణాళికను రచించిందని సీఈవో శ్రీమతి దివ్య దేవరాజన్ సారథ్యంలో రాష్ట్రంలో ఉన్న అన్ని మండల సమాఖ్య ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని అన్నారు. భవిష్యత్తులో గ్రామ సమాఖ్యల ద్వారా వ్యాపార ప్రణాళిక రచించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని,దీనికోసం ప్రతి సమాఖ్య సభ్యురాలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలలో చిన్న సంఘాలు గ్రామ సంఘాలు అభివృద్ధి చెందితేనే సెర్ప్ ఫలాలు లభిస్తాయని అందుకోసం ప్రతి ఒక్క సభ్యురాలు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రూపు యొక్క అప్పులు నిర్వహణ సమావేశాల నిర్వహణ,బ్యాంకు రుణాలకు తిరిగి చెల్లింపు సక్రమంగా ఉండాలని,బకాయిలు లేకుండా చూసుకొని ఏ గ్రేడ్ సంఘాలుగా తయారు కావాలని అందుకు అన్ని సహాయ సహకారాలు మండల సమాఖ్య నుంచి అందిస్తామని తెలియజేశారు. నల్గొండ జిల్లా నుంచి వచ్చిన నజీమా బేగం మరియు లక్ష్మి ఇరువురు సిఆర్పిలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. అనంతరం గ్రామ సంఘాల ప్రసిద్ధులుగా పని చేస్తూ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మల్లారం,గోపాలపేట గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ గా ఎన్నికైన సుధారాణి,యశోద లను సమాఖ్య సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ఐ.స్వప్న,కార్యదర్శి ఉపారాణి కోశాధికారి త్రివేణి అకౌంటెంట్ స్వాతి సీసీలు భారతి సీత భద్రమ్మ నిర్మల అస్మత్ సాయమ్మ కంప్యూటర్ ఆపరేటర్ సోంబాబు మరియు గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 30 జనవరి 2026

# వనం నుండి..జనంలోకి గద్దెలకొచ్చిన వనదేవతలు

**-తోగ్గుడెంలో పోటెత్తిన భక్తజనం, -భారీగా పోలీసు బందోబస్తు**

**-ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షణలో ఎమ్మెల్యే**



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసీల ఆరాధ్యదైవాలు,వనదేవతలు సమ్మక్క,సారలమ్మలు వనం నుండి జనశీలోకి వచ్చారు.ప్రతీ రెండేళ్ళ కొక సారి భక్తులకు దర్శన మిచ్చేందుకు గద్దెలకొచ్చారు.అమ్మవార్ల దర్శనం కోసం తోగ్గుడెం ఆలయ ప్రధాన రహదారితో.. అరణ్యమంతా జనసంద్రంగా మారింది .బుధవారం సారలమ్మ గద్దెకు రాగా..గురువారం సమ్మక్కతల్లి అడవినుండి గద్దెకు చేరుకోవడంతో ఒక్కసారిగా భక్తులు తల్లిని దర్శించుకుని పులకించిపోయారు.తోగ్గుడెం దేవాలయం నుండి చుట్టూ రెండు కిలో మీటర్ల మేర భక్తులు పోటెత్తారు.మూడు రోజుల పాటు ఎంతో వైభవంగా జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. సింగరేణి ఆధ్వర్యంలో విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు.

**-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం**

ఇదిలా వుండగా జాతరకు వచ్చే భక్తులకు ఆర్యవైశ్య సంఘం,వాసవీ, వనితా క్లబ్ లు మరియు దోసపాటి రంగారావు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మూడు రోజులు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

**-సి ఐ నాగబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు**

మినీ మేడారంగా ప్రసిద్ధ చెందిన తోగ్గుడెం సమ్మక్క, సారలమ్మ మహా







జాతర సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయం ప్రధాన రహదారి ప్రక్కనే ఉండడంతో భక్తులకు, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు భారీగా మోహరించారు. అంతే కాకుండా ఈసారి పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెల్ప్ డెస్క్ తో పాటు..సి సి కెమెరాలను ఏర్పాటు చేసి ఇరవై నాలుగు గంటలు నిఘా పెట్టారు.గురువారం సమ్మక్క తల్లి వనం నుండి జనంలోకి వచ్చే సమయంలో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం,అశ్వాపురం సి ఐ లు నాగబాబు,వెంకటేశ్వరరావు,అశోక్ రెడ్డి లు,ఎస్సైలు నగేష్,శ్రావణ్ కుమార్ ల నేతృత్వంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నడుమ ఆలయ అర్చకులు వనదేవతలను తోడ్కొని వచ్చారు.

# ముస్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది..



**ఖమ్మం (సూర్య బ్యూరో):** కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం హేయమైన చర్య.. మాజీ మంత్రి పువ్వాడ.. బీఆర్ఎస్ అభ్యర్ధులకు సిపిఎం అభ్యర్ధులకు ఓటు వేసి గెలిపించండి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా పోరాడుతాం..పువ్వాడమధిర మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని వాటిని ఎండకట్టడానికి బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్ధులను గెలిపించాలని కోరారు.సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచి కాంగ్రెస్ ప్రభుత్వం శునకానందం పొందుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యాఖ్యనించారు.తెలంగాణ ఉద్యమం చేసి సాధించిన తెలంగాణాకు తొలి ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచి ప్రజలను మభ్యపెట్టడానికి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు.ప్రజల్లో బిఆర్ఎస్ కు పెరుగుతున్న మద్దతు చూసి ఓర్చుకోలేక అక్రమ కేసులు బనాయించి సిట్ విచారణలను పేరుతో




కాలం కడుపుతున్నారని దుయ్యభట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో ఎన్నడూ రాజకీయం చేయలేదు.నేను మంత్రిగా సమయ ంలో ఖమ్మం తరహాలో మధిరను అభివృద్ధి చేసాం.మనం చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు ప్రభుత్వం వారు చేసినట్టుగా ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు .నాట్లకు నాట్లకు వేసే రైతు భరోసా ఓట్లకు ఓట్లకు మధ్యలో వేస్తున్నారు.రైతు బందు రైతు రుణమాఫీకి శుభం పలికి తులం బంగారానికి తూట్లు పొడిచి పథకాలన్ని అటకేక్కించారని తెలిపారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వెంకటగిరిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్త్ పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# తెలంగాణ సిపిఎస్ ఈయు క్యాలెండర్ ఆవిష్కరణ..

**-మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ కాంట్రీబ్యూటరి పింఛన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం 2026 వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ మండలంలో జరిగింది. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం తెలంగాణ సిపిఎస్ ఈయు 2026 నూతన వార్షిక క్యాలెండర్ ను మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జే.రవి, భూక్యా బాబూలాల్, దారావత్ రమేష్, టి కృష్ణ, బి శ్రీను, టి శ్రీనివాస్, బి రవికుమార్, టి.రవి, వాడే వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాజేష్, ఖన్నా, శ్రీలత, సంధ్య, విజయ్ కుమారి, రామ్మోహన్, రామలక్ష్మణ్, నాగేశ్వరావు, సురేష్, పాల్గొన్నారు.

# ప్రకాశ్ నగర్‌లో ఇళ్లు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రకాశ్ నగర్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ కోసం ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఆదుకోవాలని,ఆస్తి నష్టం వాటిల్లిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు.ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూలగొట్టడం వల్ల వారు సర్వస్వం కోల్పోయారు అని అన్నారు.కట్టు బట్టలతో రోడ్డున పడ్డ వారిని,ఆస్తి నష్ట పోయిన వారికి మంత్రి స్పందించి న్యాయం చేయాలని కోరారు

# త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి గారికి ప్రతిష్టాత్మక 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026' ప్రదానం




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్న త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి గారిని అత్యున్నత పురస్కారం వరించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధృవీకరించిన, ఈయూ మీడియా (EU MEDIA) ఆధ్వర్యంలో బెంగళూరు లో నిర్వహించిన 'ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ కాంక్లేవ్'లో ఆయనకు "రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ డైరెక్టర్స్ అవార్డు-2026" అందజేసారు.విద్యాబోధనలో వినూత్న పంథాను అనుసరిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి (Holistic Learning) త్రివేణి విద్యా సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. త్రివేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా IIT మరియు చీజుజు ఫౌండేషన్ కోర్సులలో నాణ్యమైన విద్యను అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. "యువతను కేవలం చదువులో మాత్రమే కాకుండా, క్రమశిక్షణ మరియు నైపుణ్యాలతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దడమే త్రివేణి విద్యా సంస్థల లక్ష్యం" అని ఈ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలియచేశారు.ఈ గౌరవప్రదమైన అవార్డు దక్కడం పట్ల త్రివేణి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి గారికి అభినందనలు తెలియజేశారు.

# 5వ,26వ,27వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు

**-ఏదులాపురం మున్సిపాలిటీ బానోత్ ప్రసాద్, బానోత్ దివ్య, భూక్యా పుల్చంద్ ముందడుగు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:-**

ఏదులాపురం మున్సిపాలిటీ 5వ,26,27వ వార్డు బానోత్ ప్రసాద్, బానోత్ దివ్య, భూక్యా పుల్చంద్ అభివృద్ధిలు దిశగా ఒక దృఢ సంకల్పంతో ముందుకు రావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ స్థానం లో చెందిన కాంగ్రెస్ బలపర్చిన పార్టీ అభ్యర్థిలు 5వ,26,27వ పదవికి నామినేషన్ వేస్తూ వార్డులకు సేవకు తనను అంకితం చేసుకుంటానని ప్రకటించడం వార్డులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మున్సిపాలిటీ వార్డుల నాయకులు ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు మున్సిపాలిటీ పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ తమ మద్దతు ప్రకటించారు.నామినేషన్ వేయడానికి పెద్ద ర్యాలీగ కిషోర్ ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ 5వ,26, 27వ వార్డు అభివృద్ధిలు దిశగా తీసుకెళ్లేందుకు తాను పూర్తి స్థాయి కృషి చేస్తానని, మున్సిపాలిటీ 5వ,26,వ, 27వ వార్డు ప్రజలు అవకాశం ఇస్తే ప్రాథమిక సౌకర్యాల నుంచి అభివృద్ధి పనుల వరకు ప్రతి అంశాన్నీ ప్రాధాన్యంగా చేపడతానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో రోడ్లు డ్రైనేజీస్,తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, మహిళల స్వయం ఉపాధి అవకాశాలు, యువత కోసం అభివృద్ధి కార్యక్రమాలు ఇలాంటి ప్రతి అంశాన్ని పట్టించుకుని 5,26,27వ వార్డు మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దడానికి తాము కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. మున్సిపాలిటీ 5వ,26,27వ వార్డు తన కుటుంబంలా భావించి సేవ చేయడం తన ధ్యేయమని స్పష్టం చేస్తూ, ప్రజలతో కలిసి అభివృద్ధికి కృషి చేయడం తన జీవితంలో ఒక గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బానోత్ ప్రసాద్, భానోత్ దివ్య భూక్యా పూలచంద్, రావడం ద్వారా





మున్సిపాలిటీ ప్రజాస్వామ్యానికి, వార్డులు అభివృద్ధికి శుభ సంకేతమని 5,26,27వ వార్డు పెద్దలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.నామినేషన్ రోజు మున్సిపాలిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు బానోత్ కిషోర్ బోడ శ్రీను, గుగులోత్ శ్రీను, మూడ్ కృష్ణ, రాజు నరసింహ, శ్రీదేవి గంగవరపు శ్రీనివాస్, మూడ్ రామ్మూర్తి, సునీల్, సుమన్ రామారావు, మోహన్ హరి,చావలి పాల్గొనడం జరిగింది. 5వ,26వ, 27వ వార్డు ప్రజల్లో ఎన్నికల పట్ల మరింత ఆసక్తిని రేకెత్తించగా, నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు తెలియజేశారు.

# దర్గా నిర్మాణానికి శంకుస్థాపన!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఊట్కూరు గ్రామం లో ఊట్కూరు స్టేజి వైపు వాగు దగ్గర పొద్దుటూరి అనంతరాములు చేనులో రాళ్ల బోడు మీద జాన్ పహాడ్ దర్గా నిర్మాణం కొరకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఈసం హనుమంతరావు ఉప సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ ఏపూరి లతా దేవి కోనకళీచి శంకర్ పొట్ల శ్రీకాంత్ ములకలపల్లి నాగేశ్వరావు పోలేపల్లి సినయ్య సామినేని అప్పారావు సామినేని వెంకటేశ్వర్లు నామ అప్పారావు మాజీ సర్పంచ్ కొండం సులోచన వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు ముస్లిం పెద్దలు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# వేంసూరు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



వేంసూరు మండల స్థాయి సీఎం కప్-2025-26 క్రీడల నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కావ్య ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రీడల షెడ్యూల్, నిర్వహణ ఏర్పాట్లపై ఎంఈఓ చలంచర్ల వెంకటేశ్వరరావు, తాసిల్దార్ మాణిక్ రావు, పిడి రమా కుమారిలతో చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల నుంచి బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 31న మండలస్థాయి సీఎం కప్ నిర్వహణలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ తదితర క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.క్రీడల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సీఎం కప్ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో పీడీలు రాఘవ, నరసింహారావు పాల్గొన్నారు

# ప్రజలందరికీ ఉపాధి కల్పన ధ్యేయం!

**- పొన్నెకల్లు సర్పంచ్ గుగులోతు భూమిక.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామశీలోనికర్యాద కుంటలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనిని ప్రారంభించిన సర్పంచ్ గూగుల్ లోతు భూమిక ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న కూలీలందరూ చెరువు పనిలో పాల్గొని ప్రభుత్వ కొలతలు ప్రకారం పని చేసినట్లయితే అధిక మొత్తంలో కూలి పొందుతారని, గ్రామంలో కూలీలందరూ 100 రోజుల పని దినాలు వినియోగించుకోవాలని, అలాగే కూలి ప్రదేశంలో ఫస్ట్ ఎయిడ్ ఏర్పాటు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు



పంచాయతీ కార్యదర్శి వసంత, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్ నాగండ్ల వెంకటేశ్వరరావు, పంచాయతీపాలకవర్గ సభ్యులు, ఆలేటి కిరణ్, వల్లభనేని అప్పారావు, గింజల వీరారెడ్డి, బాబు, సుందర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, సీనియర్ మేట్ గోపికృష్ణ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రామన్నపాలెంలో పశు వైద్య శిబిరం



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ సంబంధిత సమస్యలు సహా ఇతర ఆరోగ్యపరమైన వ్యాధుల నివారణ కోసం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సఫియా పశువులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచి కృష్ణకుమారి వరప్రసాద్, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి హాజరై పాడి రైతులకు అవగాహన కల్పించారు.అలాగే నూనె హరిబాబు, వెలగపూడి బాబురావు, పదిలం సాయిబాబు, పులగం ప్రభాకర్ రెడ్డి, బందారు శ్రీను తదితరులతో పాటు గ్రామ పెద్దలు, పాడి రైతులు, మండల పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ శిబిరం పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతులు తెలిపారు.

# గేట్ కారేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయాల్ని సన్మానిస్తున్న కలెక్టర్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిటకారేపల్లి జనవరి 29ఊఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వినూత్నంగా ప్రవేశపెట్టినటువంటి ప్రతి ఒక్క విద్యార్థి చదవటం రాయటంలో ప్రోగ్రాంలో భాగంగా ప్రతి విద్యార్థి చదవటం, వ్రాయటం లెక్కలు చేయడం అనే అంశాలపై ఖమ్మం జిల్లాలో నాలుగు పాఠశాలను సెలెక్ట్ చేయడం జరిగినది.అందులో భాగంగా మన గేటు కారేపల్లి ప్రాథమిక పాఠశాల ఉండటం విశేషం.కావున మన సింగరేణి మండలం గేటుకారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల యొక్క ప్రతిభ గుర్తించి మన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై రాధ మేడంని సన్మానించిన జిల్లా కలెక్టర్.జిల్లా విద్యాశాఖ అధికారి.మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును అభినందించారు.

# బోలోరా ఢీకొని ఇరువురుకు తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





రోడ్డు ప్రమాదంలో ఇరువురుకు తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని (కోనాయిగూడెం) అండ ర్పాస్ వద్ద బోలోరా వాహ నం బైక్ ను ఢీకొట్టింది. ఖమ్మం నుంచి నేలకొండపల్లి వస్తున్న బోలోరా వాహనం, నేలకొండపల్లి నుంచి ఖమ్మం వెళ్లేందుకు హైవే సర్వీస్ రోడ్డు వైపు వెళ్తున్న బైక్ ను అండర్ పాస్ వద్ద ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజస్థాన్ కు చెందిన వినాయక విగ్రహాల తయారీదారుడు కైలాస్, ఖమ్మం కు చెందిన రాజశేఖర్ లకు తీవ్ర గాయాలైయ్యాయి.వీరిని స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్‌లో మహిళల లబ్ధిదారులకు

**యూనిట్ కి 50 వేల రూపాయలు ఎంపిక.. ఎంపీడీవో.**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జన వరి29ఉసింగరేణి మం డలానికి సంబంధించి ఎకనామిక్ రిహాబిలి టేషన్ స్కీమ్‌లో భాగంగా ఉమెన్ కోటా కింద రూ50,000 యూనిట్‌కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ 29-01-2026, గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమం సిడిపిఓ ఎన్.దయమని,మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు. ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగింది.దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల డాక్యుమెంట్లు మరియు వారి ఆర్థిక..సామాజిక స్థితిగతులను పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన ముగ్గురు లబ్ధిదారులను ఎంపిక చేసి,వారి వివరాలను పై అధికారులకు పంపించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. రాధమ్మ,ఎం.రమణ,టి. గీతతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

## ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన

### -నంబూరు ఓంకార్ కార్తీక్



**వైరా సూర్య ఆర్సీ:-**

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నంబూరి ఓంకార్ కార్తీక్ వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరు కార్తీక్ మాట్లాడుతూ... ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మన వైరా మున్సిపాలిటీలో తన కష్టసుఖాల్లో ఆపదలో మనం అన్న అని పిలిచిన వెంటనే పలికే వ్యక్తి నంబూరి కార్తీక్ అని అన్నారు. ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్న వంటి ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజలు నిజానికి అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని నంబూరి ఓంకార్ కార్తీక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ,గజ్జల భాస్కరరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## డా. రాంప్రసాద్ సేవలు ప్రశంసనీయం




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

పేద, మధ్య తరగతి రోగులకు డా. రాంప్రసాద్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని పలువురు ఆర్. యం. పి. లు, వైద్యశాల సిబ్బంది ప్రశంశించారు.స్థానిక ఆద్యా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ నారగాని రాంప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం హాస్పిటల్ లో నిర్వహించిన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకకు హాజరైన వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంతో పాటు, ఇతర పట్టణాలు, అనేక గ్రామాల నుండి వైద్యశాలకు వచ్చే పేద, మధ్య తరగతి రోగుల పట్ల ఆదరణతో కూడిన వైద్యన్ని అందించి, ఎంతో బాధ, భయంతో వచ్చే రోగులకు మానసిక స్థైర్యాన్ని కలిగించి, రోగాన్ని నయం చేసి రోగులకు, వారి కుటుంబ సభ్యుల మనస్సులో ఆనందాన్ని నింపుతున్నారని కొనియాడారు. ఈ వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి హాస్పిటల్ సిబ్బందికి, రోగులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర డాక్టర్లు. లతో పాటు, ఇతర వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేగం పుంజుకున్నా మున్సిపల్ నామినేషన్స్




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం నాడు ఒకేరోజు 59 మంది పోటీదారులు నామినేషన్ వేయడం జరిగింది. నిన్నటితో పోల్చుకుంటే ఈరోజు అత్యధికంగా నామినేషన్ నమోదు అయినాయి . నామినేషన్ వేసిన వారిలో బిజెపి 5, సిపిఐ 1, కాంగ్రెస్ 22, బిఆర్ఎస్ 25, టిడిపి 1, ఇండిపెండెన్స్ 5 మొత్తం 59 మంది నామినేషన్ వేయడం జరిగింది.

## చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం



**కల్లూరు సూర్య న్యూస్ జనవరి 29 :**

మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్ల వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో బీపీ,షుగర్ జనరల్ చెకప్,కంటి పరీక్షలు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చెన్నూరు,పరిసర ప్రాంతాలకు చెందిన కార్మికులు వారి కుటుంబ సభ్యులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ఈ శిబిరంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్ల వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్వైజర్ అరుణ సందీప్, కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్, చెన్నూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉండ్రు వరలక్ష్మి శ్యాం బాబు నామినేషన్



**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా వైరా లైన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు లయన్ ఉండ్రు శ్యాం బాబు సతీమణి ఉండ్రు వరలక్ష్మి వైరా ఎండిఓ కార్యాలయంలో నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు.. ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి, వినయ్, హసీనా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026**

**PROFORMA I**

**Report on Confirmation of Publication of Election Notice by Returning Officer**

**(To be sent on 29.01.2026)**

**(To be genereatated thorough Te-poll Sent Every day from the date fixed for receipt of Nominations till the date for receipt of nominations)**

**(i.e.,from 28-01-2026 to 30.01.2026)**

Name of the District: KHAMMAM — Date: 29.01.2026

No. of ULBs: 5

| Sl. No. | Name of the ULB | No of Wards | No. of Nominations filed: No. of Candidates | No. of Nominations filed: No. of Nominations Filed | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered | Independents | Total Nominations filed (As on date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | Political Partywise - Total No. of Nominations filed (Cumulative) | | | | | | | | | | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 1 | Edulapuram | 32 | 85 | 85 | 0 | 0 | 5 | 16 | 34 | 0 | 26 | 0 | 0 | 3 | 3 | 87 |
| 2 | Wyra | 20 | 60 | 60 | 0 | 0 | 10 | 4 | 29 | 0 | 17 | 0 | 0 | 1 | 1 | 62 |
| 3 | Sathupalli | 23 | 59 | 59 | 0 | 0 | 6 | 1 | 22 | 0 | 27 | 1 | 0 | 0 | 5 | 62 |
| 4 | Kalluru | 20 | 76 | 76 | 0 | 0 | 7 | 0 | 24 | 0 | 42 | 0 | 0 | 2 | 1 | 76 |
| 5 | Madhira | 22 | 29 | 29 | 0 | 0 | 7 | 2 | 5 | 0 | 12 | 1 | 0 | 2 | 0 | 29 |
| | | 117 | 309 | 309 | 0 | 0 | 35 | 23 | 114 | 0 | 124 | 2 | 0 | 8 | 10 | 316 |

# వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి

-ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాధమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్













ఖమ్మం (సూర్య బ్యూరో):
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారు లు, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు. రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ మెటీరియల్ లో పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజే యాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది సాధన చేసే విధంగా పిల్లలకు ఫోనెటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. జిల్లాలో ఉత్తమ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని, విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ లో యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు ఏ స్థాయిలో ఉన్నయో అప్ డేట్ చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల హాజరు శాతం పెంచాలని, పూర్తి హాజరు శాతంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనుమతి లేని గైర్హాజరును ఉపేక్షించేది లేదని కలెక్టర్ అన్నారు. వంద శాతం పాఠశాలల అసెస్మెంట్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఫిబ్రవరి నెల చాలా కీలకమని కలెక్టర్ అన్నారు. లక్ష్య సాధనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు చొరవ చూపాలన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. 3వ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు. సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఇవో దీక్షారైనా, జిల్లా విధ్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సిఎంఒ ప్రవీణ్, ఆర్ఎంఒ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం (సూర్య బ్యూరో):
కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఎ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లగడపాటి లక్ష్మీరాజ్యం నామినేషన్



వైరా రూరల్ (సూర్య న్యూస్):-
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీరాజ్యం ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమం లో లగడపాటి ప్రభాకర్, తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ , ఉంద్రు శ్యాంబాబు, గంగవరపు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**నామినేషన్ సెంటర్లను పరిశీలించిన పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్**



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్లను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ సెంటర్ల పరిసర ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు, రూట్ మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు, మెటల్ డిటెక్టర్ల వినియోగం వంటి అంశాలపై డీఎస్పీ అధికారులతో సమీక్షించారు. అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఎలాంటి గందరగోళం, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గుంపులుగా చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని హెచ్చరించారు. అనుమతి లేకుండా ర్యాలీలు, నినాదాలు, శబ్ద కాలుష్యం సృష్టించే చర్యలను సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టంగా తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించి ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు యయాతి రాజు, అఖిల, ఇతర పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ పై పెట్టిన భారీ బడ్డీని తొలగించాలి

-ప్రభుత్వ భూమి ఫుట్ పాత్ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

-సులబ్ కాంప్లెక్స్ పార్కింగ్ ప్లేస్ కబ్జాను అధికారులు కాపాడాలి

– బడ్డీ తొలగించే వరకు దళిత ప్రజా సంఘాల దశల వారి పోరాటం నిర్వహిస్తాం



భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణంలోని సులబ్ కాంప్లెక్స్ ప్రక్కన ఉన్న ఫుట్ పాత్ పార్కింగ్ స్థలాన్ని కొంతమంది కబ్జా చేసి భారీ బడ్డీని ఏర్పాటు చేయటం సరైంది కాదని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడిపట్రాజ్, మహాజన సమితి అధ్యక్షులు గద్దం సుధాకర్ రావు, ఎమ్మార్పీఎస్ మాజీ నాయకులు తోకల దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఫుట్పాత్ను ఆక్రమించి భారీ బడ్డీని ఏర్పాటుచేసిన బడ్డీ వద్ద నిరసన వ్యక్తం చేశారు తక్షణమే అధికారులు ఈ బడ్డీని తొలగించి పార్కింగ్ ప్లేస్ ను కాపాడాలని వారు అన్నారు. ఇప్పటికే భద్రాచలం పట్టణంలో ఫుట్పాత్తులు ఆక్రమణకు గురవుతున్నాయని రాత్రికి రాత్రే భారీ బడ్డీ ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమిస్తున్నారని ప్రభుత్వ స్థలాలను కాపాడే బాధ్యత సంబంధిత అధికారుల మీద ఉందని ఈ భారీ బడ్డీని తొలగించే దాంట్లో అధికారులు చొరవ చూపాలని తక్షణమే ఈ భారీ బడ్డీని తొలగించి ప్రభుత్వ ఫుట్పాత్ స్థలాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. ఈ భారీ బడ్డీని తక్షణమే అధికారులు తొలగించకపోతే దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. గతంలో బీఈడీ కాలేజీ ఎదురుగా ఉన్న అలాగే నన్నపనేని స్కూల్ ఎదురుగా ఉన్న అలాగే డిగ్రీ కాలేజ్ ప్రక్కన ఉన్న కొన్ని బడ్డీలను తోపుడుబండ్ల వ్యాపారస్తులను నిర్దాక్షణంగా తొలగించారని ఇందులో రోజువారి కూలి చేసుకుంటూ పొట్ట పోసుకునే చిన్న వ్యాపారస్తులే తొలగించే దాంట్లో అన్యాయానికి గురి అయ్యారని వారు ఆవేదన చెందారు. చిన్నాచితక వ్యాపారస్తుల బడ్డీలను తోపుడు బండ్లను తొలగించిన అధికారులు భారీ బడ్డీలను ఎందుకు తొలగించట్లేదు ప్రజలకి చెప్పాలని వారు అన్నారు. చిన్న వాళ్ళకి ఒక చట్టం పెద్దోళ్ళకి మరొక చట్టమా అని వాళ్ళు ప్రశ్నించారు. ఇప్పటికైనా భారీగా ఏర్పాటు చేస్తున్న బడ్డీలను తొలగించి ప్రభుత్వ స్థలాలైన ఫుట్పాతులను కాపాడి పార్కింగ్ ఇబ్బందులను లేకుండా చేయాలని వారు డిమాండ్ చేశారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు భారీ బలం

**-బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన రెండో వార్డ్ అభ్యర్థి మౌనిక, నరేంద్ర దంపతులు**

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక**



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ రోజు రోజుకీ పెరుగుతోంది. మున్సిపల్ ఎన్నికల వేడి నెలకొన్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ రెండో వార్డ్ అభ్యర్థి మౌనిక, నరేంద్ర దంపతులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరికతో రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ స్థానం మరింత బలపడిందని బిఆర్ఎస్ పాలనపై అసంతృప్తితోనే కాంగ్రెస్ వైపు... బిఆర్ఎస్ పాలనలో ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం, స్థానిక అభివృద్ధి పనులు నిలిచిపోవడం, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మౌనిక-- నరేంద్ర దంపతులు ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, పేదలు, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీలోకి హృదయపూర్వక స్వాగతం తెలిపిన ఎమ్మెల్యే**

కాంగ్రెస్ పార్టీలో చేరిన మౌనిక, నరేంద్ర దంపతులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజలతో కలిసి పనిచేసే పార్టీ. అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందిస్తాం" అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు, మహిళలకు, యువతకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అదే విశ్వాసంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అశ్వారావుపేటలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు మోసపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలను అర్థం చేసుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అందుకే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తున్నారు అని అన్నారు. రెండో వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ అభ్యర్థులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి వరుసగా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం అశ్వారావుపేట మున్సిపాలిటీ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూర్చిందని, రానున్న ఎన్నికల్లో దీని ప్రభావం స్పష్టంగా కనిపించనుందని స్థానిక అశ్వారావుపేట మున్సిపాలిటీ లో ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# కొత్తగూడెంలో జనసేన హోరు

**-వేముల అశోక్..సౌజన్య నామినేషన్లు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన రెండవ రోజు గురువారం జనసేన పార్టీ తరఫున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. జనసేన జిల్లా టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ సాదిక్ పాషా లక్ష్మీదేవి పల్లి మార్గం సందీప్ ఆధ్వర్యంలో 13వ డివిజన్ నుంచి సౌజన్య , 15వ డివిజన్ నుంచి మౌనిక , 55వ డివిజన్ నుంచి వేముల అశోక్ జనసేన పార్టీ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జనసేన శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ పోటీ ఉంటుందని నాయకులు తెలిపారు.



# ఘనంగా నాగా సీతారాములు జన్మదిన వేడుకలు



**-నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కటింగ్**

సుజాతనగర్,సూర్య (మేజర్‌న్యూస్)– టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో గురువారం ఘనంగా జరిగాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంఎస్ఆర్ అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి నాగా సీతారాములుకు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కష్ట పడుతున్న నాగా సీతారాములు పది కాలాల పాటు ప్రజా దీవెనలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు.



## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు "మంద "**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మిక కర్షక ఉద్యోగుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 తేదీన జరిగే సారాత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం ఏరియా వీకే సీఎం మైన్ లో జరిగిన ఫిట్ ఫిటింగ్ లో నరసింహారావు మాట్లాడారు. నరేంద్ర మోడీ బడా పెట్టుబడిదారులకు యాజమాన్యాలకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా కుదించి అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావాలని ఎలాంటి హక్కులు లేని కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ , అప్రెంటిస్ విధానం ప్రవేశ పెట్టే విధంగా పొందుపరచడం జరిగిందని అన్నారు. యూనియన్ వెరిఫికేషన్ బాధ్యత లేబర్ డిపార్ట్మెంట్ నుండి తొలగించి యాజమాన్యాలకు అప్పగించడం, స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో ఏళ్ల ప్రాణ త్యాగాల పోరాటాల ఫలితంగా సాధించినటువంటి సమ్మెహక్కును కాలరాయడానికి ప్రస్తుతం చేయడం పట్ల ఆరోపించారు. ఆ విధానాలతో ముందుకు వస్తున్నందునే సమ్మె నోటీసు 15 రోజులు ముందు ఇచ్చే దానిని తొలగించి 60 రోజుల ముందుగా సమ్మె నోటీసులు ఇవ్వాలని చెప్పడం వింతగా ఉందన్నారు. కాగా చర్చలు జరుగుతున్న సందర్భంలో సమ్మె చేస్తే కార్మికులకు కార్మిక సంఘాలకు పెనాల్టీ విధిస్తామని పేర్కొనడం ఏమిటని ఆయనని ప్రశ్నించారు. 51 శాతం కార్మికుల మద్దతు ఉంటేనే సమ్మె చేయాలని నిబంధన పెట్టడం ఇలాంటి కార్మిక వ్యతిరేక అంశాలను పేర్కొనడంతో వీటిని కేంద్ర కార్మిక సంఘాలు, ఇతర సంఘాలు వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, పిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామ్మూర్తి, బ్రాంచ్ నాయకులు కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు, సామర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.ఫోటోరైటప్ 29 కెజిపి 31

ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు "మంద "**

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మిక కర్షక ఉద్యోగుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 తేదీన జరిగే సారాత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం ఏరియా వీకే సీఎం మైన్ లో జరిగిన ఫిట్ ఫిటింగ్ లో నరసింహారావు మాట్లాడారు. నరేంద్ర మోడీ బడా పెట్టుబడిదారులకు యాజమాన్యాలకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా కుదించి అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావాలని ఎలాంటి హక్కులు లేని కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ , అప్రెంటిస్ విధానం ప్రవేశ పెట్టే విధంగా పొందుపరచడం జరిగిందని అన్నారు. యూనియన్ వెరిఫికేషన్ బాధ్యత లేబర్ డిపార్ట్మెంట్ నుండి తొలగించి యాజమాన్యాలకు అప్పగించడం, స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో ఏళ్ల ప్రాణ త్యాగాల పోరాటాల ఫలితంగా సాధించినటువంటి సమ్మెహక్కును కాలరాయడానికి ప్రస్తుతం చేయడం పట్ల ఆరోపించారు. ఆ విధానాలతో ముందుకు వస్తున్నందునే సమ్మె నోటీసు 15 రోజులు ముందు ఇచ్చే దానిని తొలగించి 60 రోజుల ముందుగా సమ్మె నోటీసులు ఇవ్వాలని చెప్పడం వింతగా ఉందన్నారు. కాగా చర్చలు జరుగుతున్న సందర్భంలో సమ్మె చేస్తే కార్మికులకు కార్మిక సంఘాలకు పెనాల్టీ విధిస్తామని పేర్కొనడం ఏమిటని ఆయనని ప్రశ్నించారు. 51 శాతం కార్మికుల మద్దతు ఉంటేనే సమ్మె చేయాలని నిబంధన పెట్టడం ఇలాంటి కార్మిక వ్యతిరేక అంశాలను పేర్కొనడంతో వీటిని కేంద్ర కార్మిక సంఘాలు, ఇతర సంఘాలు వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, పిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామ్మూర్తి, బ్రాంచ్ నాయకులు కొత్తపల్లి రమేష్ బాబు, గడల నరసింహారావు, సామర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ పనితీరుపై మండి పడ్డ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**– మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు**

**–కొత్తగూడెంలో నిరసన ప్రదర్శన చేసిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు**

**– ఎంపీ వద్ది రాజు, రేగా సమక్షంలో నిరసన ప్రదర్శనలు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా గురువారం బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ సర్కార్ పనితీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు.ఫోన్ ట్యాపింగ్ అంటూ సిట్ వేసి కేసీఆర్ ,ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చి విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెం, విద్యానగర్ జీవీ మాల్ వద్ద ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుల నాయకత్వాన బీఆర్ఎస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్,ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ మాదిరిగా తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టడమే కాక అన్ని విధాలా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై నిందారోపణలకు దిగడమంటే సూర్యుడిపై ఉమ్మి వేయడం వంటిదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకు సిట్ పేరిట నిప్పు అంటించి విదేశాల బాట పట్టారని ఎంపీ విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాలు సాధించడం, మునిసిపాలిటీలలో కూడా ప్రధాన ప్రతిపక్షానికి సానుకూల పరిస్థితులు కనిపిస్తుండడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మేడారం మహాజాతర కొనసాగుతున్న సందర్భంలో మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడం తీవ్ర విచారకరమన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, అమలు కాని 432 హామీలిచ్చి కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేశారని, గొంతు కోశారని ఎంపీ రవిచంద్ర ఆవేదన చెందారు. న్యాయవ్యవస్థపై తమ పార్టీకి సంపూర్ణ విశ్వాసం ఉందని, కాంగ్రెస్ పాలకుల కుట్రలు, కుతంత్రాలు, బెదిరింపులకు భయపడబోమన్నారు. మహానేత కేసీఆర్ 2028లో తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, ఇప్పుడు గులాబీ శ్రేణులను వేధింపులకు గురి చేసిన వారికి తగిన శాస్తి తప్పదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వాంగ్మ వెంకటేశ్వరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, నాయకులు నవతన్ తదితరలతో పాటు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కేసీఆర్, బీఆర్ఎస్ కు అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



## జూలూరుపాడు,పాపకొల్లు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం

**–మండల ప్రజలనుంచి వస్తున్న విమర్శలు**

**–పనులపై ఆర్ అండ్ బి,ఇంజనీరింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువు**

**–రోడ్డు ఆక్రమణలు తొలగించాలని వాహనదారుల డిమాండ్**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు నుంచి పాపకొల్లు వెళ్లే రోడ్డు విస్తీర్ణ పనుల్లో ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జూలూరుపాడు నుంచి పాపకొల్లు వరకు సుమారు 3.4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టు దక్కించుకున్న సదరు గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా పనులను జరిపిస్తున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.జూలూరుపాడు మండల కేంద్రం ప్రధాన రహదారి నుంచి పాపకొల్లు వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డు గా నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ఐదు కోట్ల రూపాయల నిధులతో ఆర్ అండ్ బి శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. పనులు ప్రారంభమైన నాటి నుంచి ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సదరు కాంట్రాక్టర్ ఇస్తా రీతిగా వ్యవహరిస్తూ పనులను చేయిస్తున్నారు.గతంలో ఉన్న సీసీ రోడ్డును ఆనుకుని ఒక్క మీటర్ సీసీ రోడ్డు ను వేయిస్తున్నారు.పలు చోట్ల ఉన్న బీటి రోడ్డును తొలగించి



సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నారు.సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ఏళ్లపాటు మన్నికగా ఉండాల్సిన రోడ్డును నామమాత్రంగా వేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా ఏడు మీటర్లు వేయాల్సిన రోడ్డును కాంట్రాక్టర్ కేవలం 6 మీటర్లు మాత్రమే వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ ఈ ప్రాంతానికి చెందిన వారే అయినా రోడ్డు పనులలో నాణ్యత లోపం వహించడం ఏమిటని,సొంత మండలంలో తన గ్రామం వైపు వెళ్లే రోడ్డును నాణ్యతతొ నిర్మించాలనే కనీస ప్రాంతీయత అభిమానం లేకుండా వ్యవహరించడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఆరు మీటర్ల రోడ్డు వేయడం వల్ల పాపకొల్లు క్రాస్ రోడ్డు ఆటో అడ్డా వద్ద,ఎస్బిఐ బ్యాంక్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పలుచోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. మండల కేంద్రం ప్రధాన రహదారి నుంచి పాపకొల్లు వెళ్లే రోడ్డు ప్రారంభం



వద్ద రోడ్డును ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్మించడం వల్ల వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారనే విమర్శలున్నాయి.మండల కేంద్రానికి పాపకొల్లు గ్రామం మీదుగా సుమారు 20 గ్రామాల నుంచి ప్రజలు వివిధ పనులపై మండల కేంద్రానికి ఆటోలు,ద్విచక్ర వాహనాలపై వస్తుంటారు.వాహనాల రాకపోకలతో పాపకొల్లు రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. స్థానిక ప్రజల,వాహనదారుల ఇబ్బందుల ను దృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బి,ఇంజనీరింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో రోడ్డు విస్తరణ పనులు ప్రభుత్వా నిబంధనలకు అనుగుణంగా మన్నికతో జరగాలని,రోడ్డు ఆక్రమణలు తొలగించి ఏడు మీటర్ల రోడ్డు నిర్మాణం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



# కళ్ళముందే... కబ్జా

-గ్రామపంచాయతీ పాలక మండలి ఏర్పడిన ఆగని కబ్జా పర్వం..
-కనుచూపుమేరలో కానరాని పంచాయతీ అధికార గణం ....
-అందిన కాడికి దోచుకో ఆ మ్యామ్యా లు ఇచ్చుకో....
-భద్రాచలం గ్రామపంచాయతీ అధికారి ఇ లా ఖా లో కబ్జా రాయల కు సలాశీ....
-అధికారుల అండ దండాలు పుష్కలం అని ఆరోపణలు..
-భద్రాచలం గ్రామపంచాయతీలో కబ్జా లు చిత్ర విచిత్రమైన రాజకీయ పరిణామాలుచోటు చేసుకుంటున్నాయా...?



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )- ప్రభుత్వభూమిని పేదలు ఆక్రమించుకొని నిలువ నీడ ఏర్పాటు చేసుకుంటే గంటల వ్యవధిలో గ్రామపంచాయతీ అధికారులు కూల్చివేతలకు పాల్పడుతున్నారు. అదే ప్రభుత్వ భూమి, ఫుట్ పాత్, డ్రైనేజీలు సైతం పెద్దోళ్ళు ఆక్రమించుకుంటే మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రాతినిధ్యం వహిస్తున్న భద్రాచలం నియోజకవర్గం , భద్రాచలం పట్టణం 1/70, పిసా,వాల్టా లాంటి గిరిజన చట్టాలు ఐదవ షెడ్యూల్డ్ గా పరిగణించబడిన ప్రాంతశీ బలమైన గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ కాసుల కోసం కక్కుర్తి పడి సంపాదనే లక్ష్యంగా డ్రైనేజీలు ఫుట్పాత్ లు ఆక్రమించుకొని కొందరు బహుళ అంతస్తులు నిర్మాణం చేసుకోని వ్యాపారాలు కొనసాగిస్తున్న పెద్దలకు గ్రామపంచాయతీ అధికారులు కొమ్ముకాస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది.. కొందరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ అధికార పార్టీ నేతలను, మచ్చిక చేసుకుని అందిన కాడికి దోచేసుకుంటున్నారనేది విశ్వసనీయ సమాచారం..ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా హడావుడి చేసి తమ జేబులు నింపుకోవడం గ్రామపంచాయతీ అధికారులకు రివాజి గా వస్తుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు



- కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ
- ఐదేళ్లలో రూ 15 కోట్లకు పైగా సిఎస్ఆర్ నిధులు కేటాయింపు
- గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత.

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది. ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి. వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో రూ 15 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాదిరూపాయలు వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన సర్పంచ్ పూనెం కృష్ణ .



భద్రాచలం ఆర్సీ సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూనెం కృష్ణ అధ్యక్షతన అంగన్వాడీ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై అంగన్వాడీ టీచర్స్ తో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా పలు కాలనీలలోని అంగన్వాడీ టీచర్స్ వివిధ సమస్యలను సర్పంచ్ కృష్ణ దృష్టికి తీసుకురావడం జరిగినది, ప్రతి ఒక్క సమస్యపై కూడా కృషి చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ప్రతి అంగన్వాడి కేంద్రానికి సొంత భవనాలు నిర్మించేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.. అనంతరం,సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డు మెంబర్లను అంగన్వాడీ టీచర్స్ శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ జ్యోతి ,3వ వార్డు మెంబర్ బొంత రమణ, 10వ వార్డ్ మెంబర్ నిట్టా రాజు,13వ వార్డు మెంబర్ తాటి ఉదయ్, గ్రామపంచాయతీ పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ డబ్బుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలి

**– అధికారులకు వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు**

కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో సివిల్, ఫారెస్ట్, ప్రైవేట్ సెక్యూరిటీ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలులో భాగంగా గత మూడు నెలల క్రితమే కాంట్రాక్టు కార్మికులందరినీ నమోదు చేశారని కానీ ఈఎస్ఐ ఖాతాలలో కాంట్రాక్టర్లు డబ్బులను చెల్లించకపోవడం తక్షణమే చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎర్రగాని కృష్ణయ్య, కే డబ్ల్యూ తెలిపారు. గురువారం ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకొని జనవరి నెల వేతనాల చెల్లింపులో కాంట్రాక్టర్లందరూ కాంట్రాక్ట్ కార్మికుల ఈఎస్ఐ ఖాతాలో డబ్బులు చెల్లించేటట్లుగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక సింగరేణి యాజమాన్యం పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రారంభించిన ఈఎస్ఐ నమోదు కార్యక్రమం పూర్తయినప్పటికీ ప్రతినెలా ఈఎస్ఐ ఖాతాలలో డబ్బులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.దీని మూలంగా కాంట్రాక్ట్ కార్మికులు కు రావలసిన సౌకర్యాలను, ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని జనవరి నెల వేతనాలలో కాంట్రాక్టర్లందరూ కాంట్రాక్ట్ కార్మికుల ఈఎస్ఐ ఖాతాలలో డబ్బులు చెల్లించేటట్లుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ లో రూ 21 వేల వేతనం లోపు ఉన్న వారికే అనే సీలింగ్ ను సవరించి కనీస వేతనం రూ 30 వేల వరకు ఉన్న వారికి వర్తించేటట్లుగా మార్పులు చేయాలని కోరారు. స్కిల్డ్ వర్కర్స్,సూపర్వైజర్స్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్ అందరికీ ఈఎస్ఐ వర్తింపచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం చంద్రశేఖర్, శివ, శ్రీను,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ పల్లా కొండల్ రావు ను పరామర్శించిన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీనియర్ జర్నలిస్ట్, బోనకల్ మండలం చొప్పకట్ల పాలెం గ్రామ ఉప సర్పంచ్ పల్లా కొండల్ రావు ను వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధులు పరామర్శించారు. ఇటీవల (ది. 27.01.2026) కొండల్ రావు నాన్న గారైన పల్లా రామ కోటయ్య (93) గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, కొండల్ రావు గారిని వారి స్వగ్రామమైన బోనకల్ మండలంలోని చొప్పకట్ల పాలెం వెళ్ళి పరామర్శించారు. రామ కోటయ్య గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.


**కమఠం సత్యవతికు నివాళి**

అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధులు ఖమ్మం నగరంలోని సీనియర్ ఫోటో గ్రాఫర్ కమఠం శ్రీనివాస రావు అమ్మ గారు కమఠం సత్యవతి పెద్ద కర్మకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యవతి చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ(సుమన్ టీవీ), ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసిన కొండపల్లి శ్రీరామ్ ..



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గురువారం కలెక్టరేట్ లోని డిఆర్డీవో కార్యాలయంలో ఇంచార్జ్ డిఆర్డీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్. అనంతరం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి మొక్కను అందించారు.



కల్లూరు మున్సిపాలిటీ 14 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా సయ్యద్ రేష్మ వైఫ్ ఆఫ్ ఇంతియాజ్ (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 13 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా దార్ల లక్ష్మి వైఫ్ ఆఫ్ నరసింహారావు (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 17 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా రాచప్రోలు సుస్మిత వైఫ్ ఆఫ్ రాచప్రోలు రాజశేఖర్ (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 11 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా కుంచాల దేవి వైఫ్ ఆఫ్ గురవయ్య (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 19 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా కొత్తపల్లి దేవమణి వైఫ్ ఆఫ్ నెంబర్ వెంకట్ (కొత్తపల్లి వెంకటేశ్వర్లు) శాంతి నగర్ (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 5 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా శీలం కోటేశ్వరి వైఫ్ ఆఫ్ శీలం కృష్ణారెడ్డి (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 8 వ వార్డ కౌన్సిలర్ అభ్యర్థిగా కల్లూరు మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 16 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఉబ్బన రాంబాబు (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)




కల్లూరు మున్సిపాలిటీ 5 వ వార్డ్ కౌన్సిలర్ గా లక్కినేని ఉమామహేశ్వరి వైఫ్ ఆఫ్ నరేంద్ర బాబు (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 13 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా కుసునూరు లక్ష్మి వైఫ్ ఆఫ్ బాల నాగేశ్వరరావు (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 20 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పానుగంటి కృష్ణయ్య (బిజెపి పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 16 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా ధర్నాసి కరుణాకర్ రావు (బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 3 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా దాసరి సుధారాణి (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 15 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా జిల్లెల్ల దుర్గ అనూష (జనసేన పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 17 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా బైర్ల మేరీ సుజాత వైఫ్ ఆఫ్ బైర్ల కాంతారావు (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 20 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా గుండ్ల పుల్లారావు (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 19 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా ఖమ్మంపాటి రాధ వైఫ్ ఆఫ్ వీరస్వామి (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)



కల్లూరు మున్సిపాలిటీ 6 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గా బానోత్ బేబీ వైఫ్ ఆఫ్ చందు (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి)